క్లుప్తంగా

ప్రమాద బీమా చెక్కు అందజేత



కొత్తకోట: మండలంలోని కానాయపల్లి గ్రామానికి చెందిన ఇ.మనోజ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఆయన కొత్తకోట పోస్టాఫీస్‌లో రూ.749 చెల్లించి, రూ.15 లక్షల ప్రమాద బీమా చేసుకున్నాడు. దురదృష్టవశాత్తు మనోజ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో గురువారం మనోజ్ తల్లి వెంకమ్మకు పోస్టల్ డిపార్ట్‌మెంట్ వనపర్తి డివిజన్ అధికారులు రూ.15లక్షల చెక్కును కొత్తకోట మున్సిపల్ కమిషనర్ సైదయ్య చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో పోస్టాఫీస్ అధికారులు భూమన్న, సుబ్బారాయుడు, రాజశేఖర్, మిర్జా, గోపీనాథ్ పాల్గొన్నారు.

వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలి

వనపర్తి రూరల్: పట్టణంలోని వార్డుల్లో పేదల సమస్యలు పట్టించుకోవాలని, చాలా మందికి ఇందిరమ్మ ఇళ్లు రాలేదని సీపీఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు అన్నారు. గురువారం పట్టణంలోని 17, 18 వార్డుల్లో సీపీఎం పట్టణ కార్యదర్శి పరమేశ్వరాచారితో కలిసి ఆయన పర్యటించి సర్వే చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జి మదన్, రత్నయ్య, బాలస్వామి, గట్టయ్య, మన్యం, వెంకటేష్ పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే కాంగ్రెస్ ధ్యేయం

పాన్‌గల్: పేదల అభ్యున్నతే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్‌సాగర్ అన్నారు. గురువారం మండలంలోని రాయినిపల్లి, చింతకుంట గ్రామాల్లో ఇందిరమ్మ లబ్ధిదారులకు పత్రాలు, రేషన్ కార్డులబ్ధిదారులకు కార్డులు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు మాజీ జెడ్పీటీసీ రవికుమార్, మాజీ ఎంపీపీ వెంకటేష్‌నాయుడు,రవీందర్‌గౌడు, హేమాద్రి, భాస్కర్‌రెడ్డి, అంజయ్యగౌడు, కార్యదర్శులు పాల్గొన్నారు.

సబ్సిడీ పరికరాలకు దరఖాస్తు చేసుకోండి

వీపనగండ్ల: ప్రభుత్వం నుంచి రైతులకు అందించే వ్యవసాయ పరికరాలు సబ్సిడీపై అందించనున్నారని, వాటి కోసం వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి డాకేశ్వర్‌గౌడ్ కోరారు. సబ్సిడీపై తైవాన్ పంప్‌సెట్లు, రోటోవేటర్స్, ట్రాక్టర్ నాగేండ్లు, పవర్‌వీడర్, గడ్డిని కట్ చేసే యంత్రాలు, పవర్ టిల్లర్స్, వరిగడ్డిని చుట్టే యంత్రాలు సబ్సిడీపై అందించనున్నట్లు తెలిపారు.

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

ఆత్మకూర్: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థులు గెలిపించి సత్తాచాటుతామని మాజీ ఎంపీపీలు బంగారు శ్రీనివాసులు, విరేశలింగం, విండో అధ్యక్షుడు లక్ష్మీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ ఆధ్వర్యంలో మండలలంలోని దేవరపల్లిలో బీఆర్‌ఎస్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా నభీషా ఉత్సవాలు

అమరచింత: మహ్మద్ ప్రవక్త జన్మదినం పురస్కరించుకుని పట్టణంలో గురువారం నభీషా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం రాత్రి గంధోత్సవం, గురువారం ఉర్సు సందర్భంగా మసీదులో ప్రత్యేక ప్రార్థన చేశారు.

షెడ్డు దగ్ధం

కొత్తకోట రూరల్: మండలంలోని సంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఈర్గదిండ్ల రాములుకు గ్రామ శివారులో సర్వేనంబర్ 153 పొలంలో ఇనుప పైపులు, తడకలు, ప్లాస్టిక్ కవర్‌తో ఓ షెడ్ నిర్మించుకున్నాడు. అందులో వ్యవసాయానికి సంబంధించిన ఎరువులతో పాటు ఇతర సామగ్రిని ఉంచేవారు. గురువారం ఉదయం పొలం దగ్గరకు వెళ్లగా షెడ్‌ను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తగులబెట్టారు. దీంతో రాములు ఆందోళన చెందాడు. గ్రా మంలో వినాయక నిమజ్జనం సందర్భంగా రాములు కొడుకు గణేష్‌తో కొందరు వ్యక్తులు ఘర్షణ పడ్డారని, వారే తమ షెడ్‌ను తగలబెట్టి ఉంటారని అనుమానంతో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్‌ఐ ఆనంద్ తెలిపారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



కొత్తకోట: పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ హరిహర పుత్ర ధర్మశాస్త అయ్యప్ప క్షేత్రం ఆలయ నిర్మాణానికి కొత్తకోట వాస్తవ్యులు వేముల కవిత సుధాకర్ రెడ్డిల కుమారుడు, కుమార్తె వేముల సాయికృష్ణారెడ్డి, డా.అక్షయరెడ్డిలు రూ.2,51,116ల విరాళం ప్రకటించారు.ఈ మొత్తం విరాళాన్ని అయ్యప్ప ఆలయ ప్రధాన అర్చకులు నటరాజ్, నాగరాజు, అనిల్ కుమార్, లింగేశ్వర్, సత్యంసాగర్‌కు అందజేశారు.

అద్దె భవనాల్లో అవస్థలు



అద్దె భవనంలో కొనసాగుతున్న పోలీస్ స్టేషన్

- ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాల్లేవు
- ఇబ్బందులు పడుతున్న సిబ్బంది

చిన్నంబావి: నూతన మండలం ఏర్పాటు అయ్యాక అద్దె భవనాల్లో ప్రభుత్వ కార్యాలయాలు కొనసాగుతున్నాయి. అద్దె భవనాల్లో సరైన వసతులు, సౌకర్యాలు లేక సిబ్బంది, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏళ్లు గడుస్తున్నా సొంత భవనాలు నిర్మించాలన్న ధ్యాసే పాలకుల్లో కనిపించడం లేదు. తహసీల్దార్, ఎంపీడీఓ, పోలీస్‌స్టేషన్ భవనాలు అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు.

రెండేళ్ల క్రితం శంకుస్థాపన

రెండేళ్ల క్రితం బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయానికి శంకుస్థాపన చేశారు. కేవలం భూమి పూజ చేసి వదిలేశారు. అప్పటి నుంచి ఇప్పటిదాకా స్పష్టత లేకపోవడంతో పనులు ప్రారంభం కాలేదు. తహసీల్దార్ కార్యాలయం అద్దె భవనంలో కొనసాగుతుండటంతో సిబ్బంది నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీస వసతులైన బాత్‌రూంలు లేక మహిళా సిబ్బంది, అక్కడికి వచ్చే మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



అద్దె భవనంలో కొనసాగుతున్న తహసీల్దార్ కార్యాలయం

చినుకు పడితే చిత్తడే..

పేరుకే పోలీస్‌స్టేషన్ ఉంది, స్టేషన్‌లో మౌలిక వసతులు లేకపోవడంతో సిబ్బంది ఇబ్బందులు వర్ణించలేం. రేకులషెడ్‌లో పోలీస్‌స్టేషన్ నిర్వహిస్తుండడంతో చిన్నపాటి వర్షానికే చిత్తడి చిత్తడి అవుతోంది. నాలుగేళ్ల క్రితం పోలీస్ స్టేషన్‌కు భూమి అప్పగించినా పనులు మాత్రం ప్రారంభం కాలేదు. ఇప్పటికి భవనాలకు అద్దె రూపంలో ప్రభుత్వం లక్షల్లో చెల్లిస్తోంది. కానీ సొంత భవనాల కోసం మాత్రం నిధులు మంజూరు చేయడం లేదు.

పక్కా భవనాలు నిర్మించాలి



తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాలకు వివిధ పనుల కోసం వెళ్తే అక్కడ మరుగుదొడ్లు, మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నాం. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు ఉపయోగపడే కార్యాలయాలు ఇలా అద్దె భవనాల్లో ఉండడం బాగాలేదు. సొంత భవనాలు నిర్మించి సమస్యలు పరిష్కరించాలి.

– మహేష్, లక్ష్మీపల్లి

సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు..



మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్, తహసీల్దార్, ఎంపీడీఓ, వ్యవసాయ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండడం వల్ల అక్కడ ఉండే సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. పోలీస్‌స్టేషన్‌కు వర్షాకాలం వెళ్లాలంటే చిత్తడిగా ఉంటుంది. అధికారులు, పాలకులు స్పందించి సొంత భవనాలు నిర్మించాలి.

– జానీ, కొప్పునూరు

ఎంఆర్‌సీ భవనంలో ఎంపీడీఓ ఆఫీస్..

మండల కేంద్రంలో ఏడాది క్రితం ఎంఆర్‌సీ భవనం ప్రారంభం కావడంతో అదే భవనంలో ఎంపీడీఓ పంచాయతీ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. అటు పంచాయతీ సిబ్బంది విధులు నిర్వహిస్తుండటంతో ఎంఆర్‌సీ సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

గణనాథులకు ఘన వీడ్కోలు



ఆత్మకూర్‌లో గణేశ్ నిమజ్జన ర్యాలీలో సంస్కృతిక కార్యక్రమాలు

సాక్షి, నెట్‌వర్క్: హిందువుల ఐక్యతకు గణేష్ ఉత్సవాలు ఐక్యతగా నిలుస్తున్నాయని, వినాయక చవితి ఉత్సవాలు హిందువుల ఐక్యతను పెంచుతుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని 33వ, వార్డులో గణేషుడికి ప్రత్యేక పూజలు చేశారు. వనపర్తి, శ్రీరంగాపురం, పెబ్బేరు మండలంలోని గ్రామాల్లో గణనాథులకు ఘనంగా పూజలు నిర్వహించారు.

- కొత్తకోట మండలంలోని గ్రామాల్లో నిర్వాహకులు ప్రతిరోజూ అన్నదానం ఏర్పాటు చేసి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.
- పాన్‌గల్ మండల కేంద్రంలోని వినాయకుడి లడ్డు ఎనుమల మన్నెం రూ.50 వేలకు దక్కించుకున్నారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.
- ఖిల్లాఘనపురం మండలంలో కమాలొద్దీన్‌పూర్, ఖిల్లాఘనపురం భరత్‌నగర్ కాలనీ, అప్పారెడ్డిపల్లి గ్రామాల్లో అన్నదానం ఏర్పాటు చేశారు. కమాలోద్దీన్‌పూర్‌లో లడ్డును రామకృష్ణారెడ్డి రూ.2.60 లక్షలకు దక్కించుకున్నారు.
- ఆత్మకూర్‌లో పెద్దమ్మతల్లి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విగ్రహాల నిమజ్జనం విజయవంతంగా చేపట్టారు. సీఐ, ఎస్‌ఐ బందోబస్తు నిర్వహించారు.
- అమరచింత మండల కేంద్రంలో వినాయక నిమజ్జనోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.



అప్పారెడ్డిపల్లిలో బొడ్డమ్మ ఆడుతున్న మహిళలు



ఆత్మకూర్‌లో వినాయక నిమజ్జనంలో మహిళలు



అమరచింతలో నిమజ్జనానికి గణేషుడు



పెబ్బేర్‌లో నిమజ్జనానికి సిద్ధం చేసిన గణనాథుడు

రైతులకు యూరియా ఇవ్వండి



మదనాపురంలో మాట్లాడుతున్న సీపీఎం మండల కార్యదర్శి వెంకట్రాములు

మదనాపురం: తెలంగాణలో యూరియాను అందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎరువుల దుకాణం దగ్గర రైతులతో కలిసి ఏడీఏ దామోదర్, ఏఓ గాయత్రి ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి వెంకట్రాములు మాట్లాడారు. కష్టపడి పంటలు పండించే రైతులకు యూరియా దొరకక అవస్థలు పడుతున్నారన్నారు. అన్నదాతల బాధలను చూసి కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు ఢిల్లీలో గలమెత్తి రైతులకు కావాల్సిన యూరియాను అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. నాయకులు వెంకటేష్, మొగిలి, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

పేదలకు అందని పథకాలు



అమరచింత: గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ప్రభుత్వ పరంగా నేటికీ సంక్షేమ పథకాలు అందక పోవడం దారుణమని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అజయ్, మేకల ఆంజనేయులు అన్నారు. మండలంలోని సింగంపేటలో సర్వేను నిర్వహించారు. కార్యక్రమంలో నాగరాజు, సత్యన్న, ఆంజనేయులు, పార్వతమ్మ, శాంతమ్మ, కతలన్న, యువకర్త పాల్గొన్నారు.

ఇంజినీర్, డాక్టర్ కాకపోతే ఓడినట్లు కాదు

వనపర్తిటౌన్: జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి ఎన్నో దారులు ఉన్నాయని, విద్యార్థులు డాక్టర్, ఇంజినీర్‌లు కాకపోతే జీవితంలో ఓడినట్లు కాదనే విషయాన్ని గుర్తించాలని సామాజిక కార్యకర్త పోచ రవీందర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు అఫ్టర్ టెన్త్ చదివే కోర్సులపై, ఆపై సాధించే ఉద్యోగాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి నూర్జహాన్, ప్రణీత్, విశ్వనాథ్, వేణు, పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెన్షన్‌దారుల సత్తా చాటుతాం

వనపర్తిటౌన్: ఈనెల మహోద్యమాలతో ప్రభుత్వానికి పెన్షన్‌దారుల సత్తా చాటుతామని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి టైగర్ జంగయ్య చెప్పారు. ఈ మేరకు గురువారం జిల్లా కేంద్రంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో ఎమ్మార్పీఎస్, వికలాంగుల హక్కుల పోరాట సమితి అనుబంధ సంఘాల జిల్లా స్థాయి సమావేశాన్ని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చెన్నకేశవులు అధ్యక్షతన నిర్వహించారు. 8న కలెక్టరేట్ ముట్టడించి, మహాధర్నా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ముట్టడి కార్యక్రమానికి వికలాంగులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్, ఎమ్మార్పీఎస్ నాయకులు పి.శ్రీనివాసులు, శేఖర్,, కుశ కుమార్, గంధం గట్టయ్య, మీసాల నాగరాజు పాల్గొన్నారు

కనీస వేతనాలు చెల్లించాలి



కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆర్పీలు

ఆత్మకూర్: దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పును కూడా పాలకులు అమలు చేయక పోవడం విచారకరమని, ఆర్పీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రాజు అన్నారు. గురువారం పురపాలికలో మున్సిపల్ కమిషనర్ శశిధర్‌కు ఆర్పీలతో కలిసి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో వేణుగోపాల్, పల్లవి, స్వప్న, అంజన, శ్రావణి, రేణుక, చంద్రకళ, రమాదేవి, మహేశ్వరి, మాధవి ఉన్నారు.

ఆత్మకూర్‌లో ఉద్రిక్తత

ఆత్మకూర్: ఆత్మకూర్‌లో ఇరువర్గాల మధ్య ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. గురువారం ఆత్మకూర్‌లో గాంధీచౌక్‌లో ఇరువర్గాలు బైఠాయించి రాస్తారోకో చేశారు. సీఐ శివకుమార్, ఎస్‌ఐ నరేందర్‌లు వారికి నచ్చజెప్పి జెండాలను తొలగించడంతో గొడవ సద్దుమ నిగింది. వనపర్తి ఆర్డీఓ సుబ్రమణ్యం సందర్శించి సంఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు.

రూ.82 వేలు చోరీ

కొత్తకోట రూరల్: వనపర్తి జిల్లా కొత్తకోట మండలం రాణిపేట సమీపంలోని జాతీయ రహ దారి ఎన్‌హెచ్–44 పక్కన పెట్రోల్ బంక్ దగ్గర బుధవా రం రాత్రి జరిగిన చోరీ కలకలం రేపింది. కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం హుసేనాపురం గ్రామానికి చెందిన శేలం రమేష్ తన బొలెరో వాహనంలో అరటి గెలలను ఖమ్మం జిల్లాకు తరలించి విక్రయించాడు. వచ్చిన రూ.82 వేల నగదుతో తిరుగు ప్ర యాణంలో కొత్తకోట మండలంలోని రాణిపేట వ ద్దకు రాగానే, రాత్రి కావడంతో వాహనాన్ని రహ దారి పక్కన ఆపి తాళం వేసి వాహనం పైభాగంలో నిద్రించాడు. ఈ క్రమంలో గుర్తు తె లియని దొంగలు వాహనం ముందు అద్దాన్ని తొలగించి రూ.87వేల నగదును ఎత్తుకెళ్లారు. ఉదయం మేల్కొన్న డ్రైవర్ శేలం రమేష్ వాహనం ముందు గల అద్దం తొలగించి ఉండగంతో ఆందోళన చెంది వాహనంలో నగదు చూశాడు. నగదు కనిపించకపోవడంతో స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ఎస్‌ఐ ఆనంద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ముగిసిన వైద్య శిబిరం

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం నిర్వహించిన వైద్య శిబిరం విజయవంతంగా ముగిసిందని మండల వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

స్వపరిపాలన దినోత్సవం



కొత్తకోట రూరల్: మండలంలోని అమడబాకుల మోడల్ స్కూల్లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మల్లికార్జున గౌడ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో రూ.లక్ష రికవరీకి సిఫారసు



వీపనగండ్ల: మండలంలోని వివిధ గ్రామాల్లో జరిగిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులపై రెండు రోజుల పాటు నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజావేదికలో డీఆర్‌డీఓ ఉమాదేవి రూ.లక్షా 9వేల 148లను రికవరీ చేయాలని ఆదేశించారు. పలు గ్రామాలలో ఉపాధి సిబ్బంది నిబంధనలు పాటించకపోవడంతో రూ.41,500 పెనాల్టీ విధించారు. 2024–25 ఆర్థిక సంవత్సరానికి గాను ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా 572 పనులు, పంచాయతీరాజ్ శాఖ ద్వారా 70 పనులు చేసినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌ఆర్‌పీ గంగరాజు, ఏపీఓ శేఖర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మహిళా కార్మికులకు చీరల పంపిణీ



వనపర్తి రూరల్: పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఆరోగ్య కార్యకర్త సంగమాల వెంకటమ్మ హెల్త్ సూపర్‌వైజర్‌గా ప్రమోషన్ పొందిన సందర్భంగా గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మున్సిపల్ కమిషనర్ ఖాజా అరీపోద్దీన్ మహిళాకార్మికులకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం సంగమాల వెంకటమ్మను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ గణేష్‌బాబు, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, సిబ్బంది రాజేష్‌గౌడ్, రాజు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కరువు



చిన్నంబావి: పేరుకే మండలం, ఏర్పడి పదేళ్లు గడిచినా ఇప్పటికి ప్రభుత్వ కార్యాలయాల్లో మౌలిక వసతులు కరువయ్యాయని బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు రాచాల యుగంధర్‌గౌడు అన్నారు. ఆయన మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేరుకే మంత్రి సొంత మండలం, అయినా ఇంకా వివక్షకు గురవుతోందని, ఒక్క ప్రభుత్వ కార్యాలయానికి సొంత భవనం లేకపోవడం బాధాకరమన్నారు. మండల కేంద్రంలో దేవాదాయ భూములను ఎవరు అధికారంలో ఉంటే వారు కబ్జా చేసుకుంటున్నారని, అటువంటి వాటిపై ప్రభుత్వం చర్యలు తీసుకోని, వాటిని కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు వీపీ గౌడు, జితేందర్, రాఘవేందర్, నాగరాజు, యశ్వంత్, విజయ్ పాల్గొన్నారు.

బీమాను ప్రైవేట్ సంస్థకు అప్పగించడం తగదు

అమరచింత: భవన నిర్మాణ కార్మికులకు ప్రమాద బీమాను రూ.10 లక్షలకు పెంచడాన్ని ఆహ్వానిస్తున్నామని, వాటిని ప్రైవేట్ రంగ సంస్థలకు అప్పగించడం తగదని తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి రాజు అన్నారు. కేంద్ర ప్రభుత్వం భవన రంగ నిర్మాణ కార్మికుల కోసం వీటిని తీసుకురావడం తమ సంఘాల ఉద్యమ ఫలితమే అన్నారు. 60 ఏళ్లు నిండిన ప్రతి భవన కార్మికుడికి నెలకు రూ.9 వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఉపాధ్యాయులకు సన్మానం



కేతేపల్లి పాఠశాలలో ఉపాధ్యాయుల సన్మానంలో ఎంఈఓ శ్రీనివాసులు

పాన్‌గల్: ఉపాధ్యాయ దినోత్సవంలో భాగంగా మండలంలోని కేతేపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని గురువారం ఎంఈఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో శాలువా, మె మోంటోలతో ఘనంగా సన్మానించా రు. ఈ సందర్భంగా ఎంఈఓ మా ట్లాడారు. సమాజంలో గురువుకు ఎంతో ఉన్నతమైన స్థానం ఉంటుందని, అందుకే గురువును విష్ణు, ఈశ్వర, బ్రహ్మతో పోల్చారన్నారు. విద్యార్థులు గురువులు చెప్పే పా ఠాలతో పాటు జీవన విలువలు కూడా నేర్చుకొని కుటుంబం, దేశం గర్వించే విధంగా ఎదగాలని హితవు పలికారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో..

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవంలో భాగంగా వాసవి సేవా సమితి నాయకులు పూరి సురేష్‌శెట్టి, తల్లిదండ్రుల ఆధ్వర్యంలో హెచ్‌ఎం పద్మ, ఉపాధ్యాయ బృందాన్ని శాలువాలతో ఘనంగా సన్మానించారు.

గోపాల్‌పేట: మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి ఎంఈఓ ప్రభాకర్ ప్రశంసాపత్రాలు, షీల్డులు అందించి సన్మానించారు.

వనపర్తిటౌన్: వనపర్తి జిల్లా కేంద్రంలోని హరిజనవాడ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం చంద్రశేఖర్, రేడియంట్ హై స్కూల్స్‌లో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయా పాఠశాలల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. రిటైర్డ్ హెచ్‌ఎం పలుస శంకర్‌గౌడ్‌ను రేడియంట్ యాజమాన్యం శాలువాతో సన్మానించారు.

ఖిల్లాఘనపురం: మండలంలోని మామిడిమాడ, అప్పారెడ్డిపల్లి ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఉపాధ్యాయులను శాలువా, పూలమాలలతో సత్కరించారు.

గౌడ సంఘం కార్యాలయం ప్రారంభం

కొత్తకోట: మండలం నూనత గౌడ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన కృష్ణయ్యగౌడ్ చేతుల మీదుగా గౌడ సంఘం నూతన కార్యాలయాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గౌడ సంఘం అధ్యక్షుడు కృష్ణయ్యగౌడ్‌ను స్థానిక ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి సన్మానించినట్లు తెలిపారు. గౌడ సంఘం కార్యాలయాన్ని సందర్శించి గౌడ కులస్తుల సమస్యల పరిష్కారానికి సహాయ సహకారం అందించాలని జీఎమ్మార్‌ను కోరినట్లు తెలిపారు. వర్కింగ్ ప్రెసిడెంట్ రాఘవేందర్ గౌడ్, నరేందర్ గౌడ్, చర్లపల్లి నరేందర్ గౌడ్, దేవేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

రేమద్దులలో రక్త నమూనాల సేకరణ

పాన్‌గల్: మండలంలోని రేమద్దుల గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పలువురి అనుమానితుల నుంచి గురువారం రక్త పరీక్షల నిమిత్తం రక్త నమూనాలను సేకరించినట్లు డాక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఒకరికి డెంగీ పాజిటివ్ రావడంతో ఆ ఇంటిని సందర్శించి వివరాలు సేకరించడంతో పాటు పరిసరాల వారి నుంచి వ్యాధి నిర్ధారణ నిమిత్తం రక్త నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సిబ్బంది శాంతమ్మ, రాంచందర్, సతీష్, మదన్‌గోపాల్, శాంతమ్మ, పంచాయ తీ కా ర్యదర్శి నందకిశోర్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్యాంక్‌లో నో క్యాష్!

నిరుత్సాహంతో వెనుదిరిగిన వినియోగదారులు





అమరచింత యూనియన్ బ్యాంక్ ఎదుట వేలాడదీసిన నో క్యాష్ బోర్డు

అమరచింత: నిన్న, మొన్నటి వరకు బ్యాంకుల్లో ఇంటర్‌నెట్ ఇబ్బందుల వల్లనో, సర్వర్ ప్రాబ్లం ద్వారానో బ్యాంకు ముందు కంప్యూటర్లు పని చేయడం లేదనో లేదా ఆన్‌లైన్ సేవలు నిలిచిపోయాయనే సూచిక బోర్డులను చూశాం. అమరచింత యూనియన్ బ్యాంక్‌లో నగదు లేనందున బ్యాంకు మెనేజర్ రామకృష్ణ సూచన మేరకు సిబ్బంది గెట్ ఎదుట నో క్యాష్ బోర్డు పెట్టడంతో బ్యాంకు వినియోగదారులు అవక్కయ్యారు. బ్యాంకులో డబ్బులు లేక పోవడం ఏమిటని నిరుత్సాహంతో తమ గ్రామాలకు వెళ్లారు.

కొనసాగుతున్న 100 రోజుల ప్రణాళిక



డ్రెయినేజీని శుభ్రం చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

వనపర్తిటౌన్: వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో 100 రోజుల ప్రణాళిక కొనసాగుతోంది. ఈ మేరకు గురువారం జిల్లా కేంద్రంలోని 04,09,12,18, 23, 30వ, వార్డుల్లో 100 రోజుల కార్యాచరణలో భాగంగా పారిశుద్ధ్య పనులను నిర్వహించి వార్డులను మెరుగుపరిచినట్లు మున్సిపల్ కమిషనర్ ఎస్.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధులు, డెంగీ, మలేరియా, వీధి, పెంపుడు కుక్కలపై ఏబీసీ ప్రచారం చేశారు. డెస్టిల్ ఎత్తివేత పనులను ఆయన పరిశీలించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉమా మహేశ్వర్‌రెడ్డి, వార్డు ఆఫీసర్స్ ఉన్నారు.